719) లలిత

ప॥ అందాకా నమ్మలేక అనుమానపడు దేహి । అంది నీసొమ్ముగనక అదియు దీరుతువు ॥

చ॥ నీదాసుడననేటినిజబుద్ధి గలిగితే । ఆదెస నప్పుడే పుణ్యుడాయ నతడు ।
వేదతో వొక్కొక్క వేళ వెలుతులు గలిగితే । నిదయవెట్టి వెనక నీవె తీరుతువు ॥

చ॥ తొలుత నీశరణము దొరకుటొకుటేకాని । చెలగి యాజీవునికి జేటు లేదు ।
కలగి నడుమంత్రాన గతిదప్పనడచిన । నెలకొని వంకలొత్తనీవే నేరుతువు ॥

చ॥ నీ వల్ల గొరత లేదు నీపేరు నొడిగితే । శ్రీవేంకటేశ యిట్టె చేరి కాతువు ।
భావించలేకుండగాను భారము నీదంటే జాలు । నీవారి రక్షించ నీవె దిక్కౌదువు ॥